Lesson plan 3

I. పాఠం పేరు : పట్టు – ఉన్ని [7th class]

II. కేటాయించిన పీరియడ్ల సంఖ్య : 10

III. విద్యా ప్రమాణాలు :

(i) విషయావగాహన :-

→ పట్టు పురుగు, జంతువుల నుండి వచ్చే దారాలతో తయారైన వస్త్రాలకు ఉదాహరణలు ఇస్తారు

→ అంగోరా మేక, ఒంటె నుండి వచ్చే ఉన్ని మధ్య తేడాలు నేయడం, అల్లడం మధ్య తేడాలు తెలుపుతారు

→ పట్టు నేయడం, ఉన్ని నేయడం లో గల పోలికలు, భేదాలు వివరించగలరు

→ వసంత ఋతువులో మాత్రమే షీరింగ్ ఎందుకు చేస్తారో గల కారణాన్ని వివరిస్తారు.

→ జంతువుల జుట్టు కత్తిరించటం నుండి ఉన్ని బట్టల వరకు గల ప్రక్రియను వివరించగలరు

(ii) ప్రశ్నించడం, పరికల్పన చేయడం :-

→ కకూన్లను ఎందుకు ఉడికిస్తారు అని ప్రశ్నిస్తారు?

→ కకూన్లను ఉడికించకపోతే ఏమి జరుగుతుందో పరికల్పనలు చేస్తారు

→ షీరింగ్ చేసేటప్పుడు గొర్రెల చర్మానికి గాయం ఎందుకు కాదో ఊహిస్తారు.

boga venkatasubbaiah

Scanned by CamScanner

(iii) ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు :-

→ గుడ్డు నుండి పట్టుదారం వరకు గల దశలను క్షేత్రపరిశీలన చేసి తెలుసుకుంటారు.

→ మగ్గం ఎలా నేస్తారో క్షేత్ర పరిశీలన చేసి తెలుసుకుంటారు

(iv) సమాచార సేకరణ నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు :-

→ పట్టు పరిశ్రమ ప్రాంతానికి వెళ్ళి "చంద్రికలు", "కకూన్" స్టిఫ్లింగ్, రీలింగ్ లకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు.

→ గొర్రె నుండి ఉన్ని తయారు దశలు, దేశంలో ఏ ప్రాంతంలో ఈ పరిశ్రమలు కలవు, పరి నాణ్యమైన ఉన్ని కి సంబంధించిన ప్రాజెక్టు పని నిర్వహిస్తారు.

(v) బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం

→ పట్టు పురుగు జీవిత చరిత్ర తెలిపే పటాన్ని గీస్తారు

→ గొర్రెలు, ఒంటెల నుండి ఉన్ని బట్టల తయారీ వరకు ఉన్న దశలను వివరించే ఫ్లో చార్ట్ గీస్తారు.

bogavenkatasubbaiah

Scanned by CamScanner

vi) అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం :-

→ పట్టు పరిశ్రమ, చేనేత పరిశ్రమ, నిర్వహించు వారు చాలాకాలం శ్రమను గుర్తించి ఆ వస్త్రాలపై అభిమానాన్ని పెంచుకుంటాడు.

→ ఉన్ని అధమ ఉష్ణవాహకం, మంటలు ఆర్పడానికి ఉపయోగపడలేవని తెలిసి చల్లప్రాంతాలలో అవి అందించు సేవలను అభినందిస్తారు

(vii) నిజజీవిత వినియోగం, జీవవైవిధ్యం పట్ల సానుభూతి కలిగి ఉండటం

→ మనం ధరించు పట్టు బట్టల వెనుక ఎన్నో పట్టు పురుగు ప్రాణత్యాగం ఉందని గుర్తించి జీవవైవిధ్య ప్రాధాన్యతను గుర్తిస్తారు.

→ షేరింగ్ చేసిన తరువాత గొర్రెలు, ఒంటెలు చలికి పడే ఇబ్బందులు గుర్తించి ఇతర జీవుల పట్ల సానుభూతిని చూపుతాడు.

→ ప్రయాణం వెళ్ళే ప్రాంతం చల్ల ప్రాంతమైతే స్వెట్టర్స్ తీసుకెళ్లాలని తెలుసుకొని నిజజీవితంలో అలా ప్రవర్తిస్తారు.

bogavenkatasubbaiah

Scanned by CamScanner

(iv) పిరియడ్ వారీ కాలాంశ ప్రణాళిక :

పిరియడ్	బోధనాంశం	బోధనా వ్యూహం	TLM/వనరు
1.	పత్తి - ఉన్ని పూర్వ ప్రశ్నలు పై తరగతి విషయాలు పున: చరణ	పాఠ్యపుస్తకం చదువుతూ చర్చ	పాఠ్యపుస్తకం గత అనుభవాలు
2.	పత్తికీ ఒక కథ ఉంది ప్రదర్శన 1	పాఠ్యపుస్తకం చదువుతూ చర్చ "కదురు" ప్రదర్శన	కదురు పాఠ్యపుస్తకం
3.	ప్రదర్శన 2 (గడ్డి నుండి తాళ్లు)	చంద్రికలు కదురు ప్రదర్శన చర్చ	చంద్రికలు కదురులు పాఠ్యపుస్తకం
4.	ప్రదర్శన - 3 రాట్నం విధానం - కదురు నుండి దారం తీయడం	క్షేత్ర పరిశీలన చర్చ	కదురులు రాట్నం
5.	ప్రదర్శన - 4 నేత నేయడం	క్షేత్ర పరిశీలన చర్చ	మగ్గం
6.	ఉన్నికి ఒక కథ ఉంది	చర్చ	పాఠ్యపుస్తకం
7.	మెత్తని ఉన్ని వచ్చె మనకు గొర్రెలు ఎక్కడ ఉంటాయి షేరింగ్ - వసంత బుక్స్ - పరికల్పనలు	పుస్తకం. Internet	పుస్తకం అదనపు సమాచారం

boga venkatasubbaiah

Scanned by CamScanner

8. → అల్లడం	చర్చ	పుస్తకం
→ ఫ్లో చార్ట్ తయారీ	చార్ట్	చార్ట్
9. పట్టు – (పత్రికాదాలు) అభ్యసనానికి మెరుగు పరుచుకుందాం	చర్చ	పాఠ్యపుస్తకం
10. అభ్యసనానికి మెరుగు పరుచుకుందాం	చర్చ	పాఠ్యపుస్తకం.

boga venkatasubbaiah

Scanned by CamScanner

V. టీచర్స్ నోట్స్ :

→ ఇందులో పాఠ్యపుస్తకం లోని విషయాలు కాకుండా అదనపు వనరులు, కార్యక్రమాలు రాయాలి

→ అంతర్జాలం నుండి సేకరించిన సమాచారం

→ NCERT బుక్స్ నుండి లేదా ఏదైన సైన్స్ మాగజైన్స్ నుండి సేకరించిన సమాచారం

→ ఈ పాఠం కు సంబంధించి కార్యక్రమాల వివరాలు

→ సులభంగా గుర్తుంచుకోవడానికి తయారు చేసిన చార్టులు నమూనాల వివరాలు రాయాలి

(*) ఇందుకు సంబంధించి తగినన్ని పేపర్లు వదులుకోవాలి

VI. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు

→ పాఠం బోధించిన తరువాత స్వీయ మూల్యాంకనం విద్యార్థుల ప్రతిస్పందనలు నమోదు చేసుకోవాలి

→ ఇది ప్రతిసంవత్సరానికి వారు వారుగా ఉండొచ్చు కావున

(*) ఇందుకు సంబంధించి తగినన్ని పేపర్లు వదులుకోవాలి

→ ఈ Lesson plan చూసినందుకు ధన్యవాదాలు. ఇందులో ఏదైన తప్పులు ఉంటే సరి చేసుకొని మరింత మెరుగైన Lesson plan తయారు చేసుకోగలరు

– బి. వెంకటసుబ్బయ్య SA(PS)
M.Sc; B.Ed;
Z.P.H. School
Grandhevandlapalli
Veeraballi (M)
Kadapa (Dt)

bogavenkatasubbaiah
Scanned by CamScanner